

ఝురిలో పశువులను పరీక్షిస్తున్న ఇన్‌చార్జి పశు వైద్యాధికారి

## ఝురిలో పశువైద్య శిబిరం

కెరమెరి, అక్టోబర్ 13: మండలంలోని ఝురి గ్రామంలో శుక్రవారం పశు వైద్యశిబిరం నిర్వహించారు. పశువైద్య శాఖ ఆసిఫాబాద్, పశు గణాభివృద్ధి సంస్థ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి పశు వైద్యాధికారి మురళికృష్ణ పశువులకు వైద్య సేవలు అందించారు. పశువుల్లో వచ్చే గర్భశయ వ్యాధి నివారణకు చికిత్సతో పాటు వివిధ వ్యాధులకు సంబంధించిన మొత్తం 75 పశువులకు చికిత్స చేసి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకురాలు సోనియా, సిబ్బంది సురేశ్, సత్తయ్య, రాజ్‌కుమార్, గోపలమిత్ర సూపర్ వైజర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలల్లో బతుకమ్మ సంబురాలు



ఆసిఫాబాద్: బీఎడ్ కళాశాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు

ఆసిఫాబాద్,అక్టోబర్13ః జిల్లా కేంద్రంలోని బీఎడ్ కళాశాల,ప్రభుత్వ జూనియర్ కళశాలతో పాటు పలు కళాశాలల్లో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ పాటలు పెట్టి ఉత్సాహంగా విద్యార్థినులు నృత్యం చేశారు. ఈ కార్యక్రమాల్లో డీఐఈవో నైతం శంకర్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రాందాస్,రాజేంద్రప్రసాద్ బీఎడ్ కళాశాల కరస్పాండెంట్ శివప్రసాద్,ప్రిన్సిపాల్ కొండయ్య, సిబ్బంది రాజు,మహేశ్,శేశగిరిరావు, ఝున్సీ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో వైద్యశిబిరాలు

వాంకిడి, అక్టోబర్ 13 : మండలంలోని లక్ష్మీపూర్, పాఠగూడ గిరిజన గ్రామాల్లో వాంకిడి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. లక్ష్మీపూర్, పాఠగూడ గ్రామంలో గిరిజన పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, జ్వరం వచ్చిన 9 మందికి రక్తపరీక్షలు నిర్వహించి. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది రవిదాస్, చంద్ర శేఖర్,భగవంత్ దాస్ తదితరులు ఉన్నారు.

## డీపీవోగా అహ్మద్ ఉమర్ హుస్సేన్



డీపీవోగా బాధ్యతలు స్వీకరించిన అహ్మద్ ఉమర్ హుస్సేన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

ఆసిఫాబాద్,అక్టోబర్13ః జిల్లా పంచాయతీ అధికారిగా ఆసిఫాబాద్ డీఎల్‌పీవో అహ్మద్ ఉమర్ హుస్సేన్ అదనపు బాధ్యతలను అప్పగించడంతో పాటు ఆసిఫాబాద్ మేజర్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు ఇచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గ్రామపంచాయతీల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.అధికారులు,ప్రజాప్రతినిధుల సహకారంతో స్వచ్ఛగ్రామాలుగా తీర్చిదిద్దేందుకుకృషి చేస్తాన న్నారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనను ఎంపీవోలు ప్రసాద్,శివకుమార్,ప్రభదాయ,ఎంపీడీవో,డీపీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# దివ్యాంగులకు ప్రభుత్వం ధీమా

- రూ.4.016 పింఛన్‌తో ఆత్మగౌరవ జీవనం
- విడుతల వారీగా పెంచినపింఛన్‌తో హర్షం



పెరిగిన పింఛన్‌ను దివ్యాంగునికి అందిస్తున్న ఎంపీపీ మోతీరాం, నాయకులు(ఫైల్)

కెరమెరి, అక్టోబర్ 13: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆసరా పింఛన్ దివ్యాంగులకు ధీమాగా మారింది. అంగవైకల్యంతో ఏ పనులు చేయలేని స్థితి. ఈ నేపథ్యంలో మానసికంగా కుంగిపోకుండా వారిలో ఆత్మ విశ్వాసం కలిగేలా, కుటుంబసభ్యులకు వారు ఏ మాత్రం భారం కాకూడదనే ఉద్దేశంతో కేసీఆర్ పింఛన్ పెంపు నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగుల పింఛన్ 15 వందలతో ప్రారంభమైంది. 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ ఏకంగా 3వేలు చేసి రెండింతల పింఛన్ పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కింది. మళ్లీ 2023 జూలైలో సీఎం ప్రకటన సందర్భంగా ప్రస్తుతం దివ్యాంగుల పింఛన్ నెలకు రూ.4016కు చేరింది. విడుతల వారీగా పెంచిన పింఛన్‌తో దివ్యాంగుల జీవనంలో పెనుమార్పు చోటుచేసుకుంది. దివ్యాంగులంటే చులకనగా చూడకుండా వారు ఆత్మగౌరవంగా జీవించేలా సర్కార్ భరోసా కలిగించింది.

### దివ్యాంగులకు సీఎం సారే దిక్కు..



నెలకు 4,016 రూపాయల పింఛన్ ఇస్తున్న సీఎం కేసీఆర్ సారే మాకు పెద్ద దిక్కు. తెలంగాణ వచ్చాక అమలు చేస్తున్న పింఛన్‌తో నాకు భరోసా కలిగింది. పోషణపై కుటుంబసభ్యులు ఆందోళన చెందకుండా ఆత్మగౌరవంతో జీవించేలా చేశారు. మానసికంగా బాధపడకుండా వరాలు అందించి మనోధైర్యం కల్పించిన మహానేత కేసీఆర్. నాలాంటి ఎంతో మందిని ఆదుకుంటూ జీవనమార్గం చూపించారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం సారుకు ధన్యవాదాలు, ఇటువంటి సీఎం ఎప్పటికీ పాలనలో ఉండాలని దేవున్ని వేడుకుంటున్నా.

**- కినక కొద్దు, గోండ్‌ఝురి(కెరమెరి)**

### పెంచిన పింఛన్ వరంగా మారింది..



సర్కార్ పెంచిన ఆసరా పింఛన్ నాకు వరంగా మారింది. కుటుంబ సభ్యులే సరిగా చూడని ఈ కాలంలో సర్కార్ దివ్యాంగుల బాగు కోసం ఎంతో చేస్తున్నారు. ప్రభుత్వం నెలకు రూ.4016 ఇస్తున్న పింఛన్‌లో కొంత డబ్బును ఖర్చుకు వాడుకుంటూ మిగతా డబ్బులు పొదుపు చేస్తున్నా. ఏమి చేయలేని మాలాంటి దివ్యాంగులను ఆదుకుంటున్న సీఎం సార్‌కు జీవితాంతం రుణపడి ఉంటా. మాకు భూమిలేదు.. అమ్మ నానా కూలీ పనులు చేస్తేగానీ పూట గడవదు. ఇటువంటి పేద కుటుంబంలో చెల్లెతో పాటు నేనున్నా. పెద్ద కుడుకుగా ఆదుకోవాల్సిన నేను నిస్సహాయ స్థితుల్లో ఉండగా సర్కార్ దేవుడిలా ఆదుకుంది.

**-భోస్లే నాగ్‌నాథ్, ఝురి(కెరమెరి)**




కెరమెరి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న షీ టీం ఇన్‌చార్జి సునీత

## బాలికలు, మహిళల రక్షణకే షీటీం

- షీ టీం ఇన్‌చార్జి సునీత

కెరమెరి, అక్టోబర్ 13: బాలికలు, మహిళల రక్షణ కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని ఆసిఫాబాద్ షీ టీం ఇన్‌చార్జి సునీత అన్నారు. జిల్లా ఎస్పీ కే.సురేశ్ కుమార్, అదనపు ఎస్పీ(అడ్మిన్) అచ్చేశ్వరరావు ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీటీంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలపై హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైంలకు గురైతే వెంటనే షీటీంను సంప్రదించాలని సూచించారు. దీంతో పాటు ఏదైనా అత్యవసర సమయంలో ఉన్నప్పుడు 100 కు కాల్ చేయాలన్నారు. షీ టీం ఆసిఫాబాద్ 8712 670564కు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్. పర్శరాములు, కళాశాల సిబ్బం ది, షీటీం రమాదేవి సభ్యులు స్వప్న, శ్రీలత పాల్గొన్నారు.

## జాతీయ ప్రతిభా ఉపకారవేతనాలకు విద్యార్థుల ఎంపిక

ఆసిఫాబాద్,అక్టోబర్13: జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలకు చెందిన 27 మంది విద్యార్థులు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ అందించే కేంద్ర ప్రభుత్వ ప్రతిభా ఉపకారవేతనాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులలో 936 మార్కులకు పైగా సాధించిన 27మంది మెరిట్ ఆధారంగా ఇంటర్ బోర్డు విడుదల చేసిన ప్రాథమిక జాబి తాలో ఎంపిక అయినట్లు తెలిపారు. ఎంపికైన వారిలో ఎ.యషశ్రీ, ఎం. ప్రణ తి, ఆర్.అనూష, పీ.ఇందు, ముద్దం రమ, దాసరి సుష్మిత, బురుగు ప్రియాంక, జాగిరి పూజిత, కే.సుప్రియ , పొట్టే పావని, జే.కృష్ణవేణి, ఎం.మైథిలి, కే.అంజలి, ప్రసన్న లక్ష్మి, బి.వర్ష, హాన్ అంకిత, ఎన్.వంశీ, జి.హారిక, ముస్కాన్ బేగం, హుమేరా ఆఫ్రీన్, ఎన్.శ్రీషా, సామేర శిరీష, వేముల మానస, ఎ.ఆదర్శ, ఎన్.సమత, ఈ.నవిత , ఎన్.గౌతం ఉన్నారు. ఎంపికైన విద్యార్థులకు డీగ్రిలోసంవత్సరానికి 10,000/- చొప్పున, పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో సంవత్సరానికి 20,000 /- చొప్పున మొత్తం రూ.70,000/- ఉపకార వేతనం అందుకుంటారని వివరించారు. పెద్ద ఎత్తున విద్యార్థులు ఎంపిక కావడంపై ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,ఎస్ఎంసీ చైర్మన్ ప్రేమ్ కుమార్, సభ్యులు, తల్లిదండ్రులు అభినందించారు.

# ఇంటర్ విద్యను బలోపేతం చేయాలి

- డీఐఈవో నైతం శంకర్

ఆసిఫాబాద్,అక్టోబర్13ః జిల్లాలో ఇంటర్ విద్యను బలోపేతం చేయాలని డీఐఈఓ నైతం శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో జిల్లాలో పనిచేస్తున్న అతిథి అధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్‌లో విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఎన్నో కష్టనష్టాలకోర్చి అతిథి అధ్యాపకులు మిగతా అధ్యాపకులతో సమానంగా పనిచేస్తున్నారన్నారు. ఉన్నాతాధికారుల దృష్టికి తమ సమస్య తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో పుట్టి పెరిగి ఇక్కడే జిల్లా విద్యాధికారిగా పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. అంతకు ముందు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తమకు పెండింగ్ జీతాలు చెల్లించేలా చూడడంతో పాటు, నెలవారీ జీతం వచ్చేలా చూ డాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కృష్ణమూర్తి, సత్యనారాయణ, రాంబాబు, లింగమూర్తి, సుశీల్, సునీల్, సరళ, దీపక్, ఉదయశ్రీ, జ్యోతి, అశోక్, మహేశ్, జీజేఎల్ఏ సంఘం నాయకులు శ్రీనివాస్, సంతోశ్ పాల్గొన్నారు.




డీఐఈవోకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అతిథి అధ్యాపక సంఘం నాయకులు